## 1985 రక్తాక్షి సంక్రాంతి కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి రు. 116/-లు పొందిన కథ

# నవంబర్ నెలలో ఒకరోజు......

## ధర్మారం ఊళ్ళో వరిపొలాలన్నీ కోతకొచ్చాయి.

వ్యవసాయ కూలీలకు బోల్డు డిమాండ్ యేర్పడింది.

వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగే రోజుల్లో ఆ ఊళ్ళో వ్యవసాయ కూలీలకు విపరీతమైన కొరత యేర్పడుతుంది.

కూలీలకు చెల్లించే కూలిరేటుకూడా పెరుగుతుంది.

రోజంతా వరిపొలం కోసినందుకు ప్రతిఫలంగా ఆ పొలం యజమానిచ్చిన కూలి గింజల్ని నెత్తిన పెట్టుకొని, చుట్టూ చీకట్లు ముసురుకుంటుండగా ఊరివైపు బయల్దేరారు సమ్మయ్య, అతని భార్య రాజమ్మ, మరికొందరు ఇతర కూలీలు.

వాళ్ళిద్దరూ ఇల్లు చేరుకోగానే కంచం ముందు కూర్చొని ఆవురావురుమని అన్నం తింటున్న వాళ్ళ కొడుకు సాంబయ్య కనిపించాడు. కొడుకును చూడగానే సమ్మయ్య తన నెత్తిమీదున్న వడ్లబస్తాను కోపంగా నేలమీద పడేసి

"పైస సంపాయించే తెలివిలేదుగాని గిన్నెనిండా బువ్వమాత్రం గావాలె" అన్నాడు కాండ్రించి ఉమ్మేస్తూ.

"కొలువుకని పట్నంలో తిరిగి తిరిగి గిప్పుడే వచ్చిగింత తింటూందేమో...వాణ్ణి ఇప్పుడే మనకు" అంది రాజమ్మ కొడుకు అన్నం తినకుండానే లేచిపోతాడేమోనని విలవిల్లాడిపోతూ.

"పట్నంల గివీనికి కొలువెవ్వడిత్తడే! పెద్ద పెద్ద చదువులు సదివినోళ్ళకే కొలువుల్లేక తిరిగి తిరిగి చస్తాంటే.... గీడు పని కోసం పట్నంబోవాలా? ఊళ్ళో ఆసాములంతా కూలికొస్తవా....కూలికొస్తవా అని ఇల్లిల్లూ తిరుగుత లేరు?" వీని తోటోళ్ళంతా కూలికిబోయి రోజుకు గుంచెడ్డెడు వడ్లు తెచ్చుకుంట లేరు?" అన్నాడు సమ్మయ్య.

"అందరోలె వాడు కూలి చేసుకుంటే గింత లొల్లెందుకుంటది-చిన్ననాటి నుంచే ఆడు కూలంటే తప్పించు కునేది గిప్పుడు చెయ్యమంటే చేస్తడా!" అంది రాజమ్మ.

"చెయ్యకుంటెట్ల గావాలెమళ్ళ....కడుపులకు బువ్వెట్ల దొరుకుతది" అన్నాడు సమ్మయ్య.

"గంతో గింతో సదువుకున్నాడు. యేదన్న కొలువు సంపాయించుకుంటడు" అంది రాజమ్మ.

"సదువుకున్నడు .... సదువుకున్నడంటావు .... యేం సదువుకున్నడే? ఏనది సదివిండేమొ. ఇయ్యాళ్ళ రేపుచక్కలు.... నక్కలు కూడా సదువుతున్నాయా నమవు గినికన్న చానా పెద్ద సదువులు సదివినోళ్ళకే కొలువుల్లేవు. గివీనికెవ్వడిత్తడే నువ్వు, నేనూ తెచ్చిపెడ్తుంటే బాగా తిని వంటికి కావరమెచ్చి పట్నంల షికార్లు కొట్టొస్తాండు. థూ సిగ్గు! శరంలేదురా ఇన్నేళ్ళొచ్చిన.... అయ్యా అవ్వ రెక్కల కష్టంతోబతకటానికి" అంటూ సమ్మయ్య మరోసారి కాండ్రించి ఉమ్మేశాడు.

అంతసేపూ నిశ్శబ్దంగా అన్నం తింటున్న సాంబయ్య కంచంమీంచి దిగ్గున లేచి బయటకెళ్ళి చెయ్యి మూతి కడుక్కున్నాడు.

"నీ కోపం పాడైపోను. బువ్వ తినేటోన్ని తినకుండా జేస్తివి. కొడుకు ఎంత ఆకలితో వచ్చిండో ఎంత కోపమొచ్చినా ఎవడన్నా కొడుకు కడుపుమీద కొడ్తాడయ్యా? యేం మనిషివయ్యా వానికి నీ కష్టమేం పెట్టొద్దునోటికొచ్చినట్టు తిట్టొద్దు. మళ్ళెప్పుడన్నా వాన్ని నువ్విట్ల తిడ్తివో నేను, ఆడు నీ ఇంట్లనుంచి యెళ్ళిపోతాం." అని కన్నీళ్ళు పెట్టుకుంటూ రాజమ్మ అంటుండగానే సాంబయ్య ఇంటి నుంచి బయటకొచ్చి బజార్లో పడ్డాడు.


అన్నం మీంచి లేచి విసురుగా బయటకొచ్చిన సాంబయ్య కూడా కన్నీళ్ళు ఆగటం లేదు.

విషం తాగో, వంటి మీద గ్యాసునూనె పోసుకునో తను వెంటనే చచ్చిపోతేబావుండుననిపించిందతనికి.

అయ్యన్నమాట నిజమే. తను అయ్య అవ్వల కష్టమే తింటున్నాడు. తను అందరోలె కూలినాల చేసుకుని బ్రతకలేక పోతాండు. తనకు బుద్ధి తెలిసినప్పటిన్నించి మంచిగా బతకాలన్ని- మంచి బట్టలు కట్టుకోవాలన్ని, మంచింట్లె ఉండాలన్ని కోరిక.


తను పదో తరగతి పాసయ్యిండు. అప్పటిన్నించే యేదన్న ఉద్యోగం దొరుకుతుందని ఆశ.. యే ఆఫీసులోనన్న అటెండర్ పోస్టు సంపాయించుకోవాలన్ని ఆరాటం..అందుకే రోజూ 8 కిలో మీటర్ల దూరంలో ఉన్న పట్నానికి నడిచిపొయ్యొస్తున్నాడు. ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసు చుట్టూ తిరుగుతాండు.

పట్నంలో తనకు బాగా తెలిసిన ప్రకాశరావుగారున్నారు. ఆయన యూనివర్శిటీలో పెద్ద ప్రొఫెసర్. ప్రకాశరావుది ధర్మారమే. అప్పుడప్పుడు వచ్చి పోతుంటాడు. ఆయన ఇదివరకు తన ఊరివాళ్ళకో ఇద్దరి ముగ్గురికి ఉద్యోగా లిప్పించిండట. వాళ్ళళ్ళ ఒకడు బుచ్చయ్య-రెండు మూడు నెలల



# చెర

నవీన్



కిందనే బుచ్చయ్యా తనకు దోస్తయిండు. ప్రకాశరావే తనకు యూనివర్శిటల అటెండర్ పోస్టు ఇప్పించిండని చెప్పిండు.

ప్రకాశరావు ధర్మారం వచ్చినప్పుడల్లా తను వెళ్ళి కలుస్తాండు. పట్నంకూడ తను ప్రకాశరావు గారింటికి బోయి కలుస్తనే వున్నాడు.

“పట్నంల నా కేదన్న ఉద్యోగం ఇప్పించుండ్రి దొరా” తను.

“యేం ఉద్యోగం జేస్తువురా”—ప్రకాశరావుగారు.

“యేదన్న ఇప్పించుండ్రి. మనూరి బుచ్చయ్యకు మీరే ఇప్పించిండ్రట. నాకూడ గట్లాంటిదే ఏదన్నా ఇప్పించుండ్రి”- రతను.

“వానికేదో లక్కీగ దొరికిందిరా—దాంట్లె నేను జేసిందేంలేదు. అయినా చూద్దాంలే. నువ్వు టెన్త్ పాసయినవు గదా. యేదన్నా ఛాన్స్ వస్తే బుచ్చయ్య లాగే నిన్ను కూడా యూనివర్సిటీలో పడేస్తాను” —ప్రకాశరావు.

“మరచిపోకుండ్రి దొరా!” —తను.

* * *

ఇంట్లోనుంచిబయటకొచ్చిన సాంబయ్య బజార్లన్నీ తిరిగి ఊరిబయట పంచాయితీ బోర్డు ఆఫీసు దగ్గరకొచ్చే రేడియోలో తెలుగు వార్తలు ప్రసారమవుతోంటే వింటూ కూచ్చున్నాడు.

సాంబయ్యకు ప్రకాశరావుమీద చాలా నమ్మకం కుదిరింది. అతనికి ప్రకాశరావు చాలా మంచివాడిలా, దేవుడిలా కనిపించ సాగాడు. ఒక్క సాంబయ్యే కాదు- ఆ ఊళ్ళో అందరూ ప్రకాశరావును చాలా మంచివాడనే చెప్పుకుంటారు.

బాగా డబ్బు, హోదా, పలుకుబడి ఉన్న వాళ్ళల్లో కనిపించే గర్వంగానీ, దర్పంగానీ ప్రకాశరావులో బొత్తిగా కనిపించవు. పట్నం నుంచి ఊరికొచ్చినప్పుడల్లా ఆ ఊళ్ళో అందరితో ధనిక, పేద అన్న వ్యత్యాసం లేకుండా అందరీన్ని చాలా ఆప్యాయంగా పలకరించేవాడు. అందరితోనూ చాలా కలుపుగోలుగా వుండేవాడు. అతనికి పేదవాళ్ళంటే ఒక ప్రత్యేకమైన అభిమానం ఉండేదని, ఏ మాత్రం అవకాశం వున్నా వాళ్ళకు సహాయం చేస్తాడని సాంబయ్యకు బుచ్చయ్య ఎన్నోసార్లు చెప్పాడు.

సాధారణంగా ఉద్యోగాలిప్పించే వాళ్ళు ఎంతో డబ్బుతీసుకునిగాని ఉద్యోగాలిప్పించరు. అలాంటిది ప్రకాశరావు బుచ్చయ్యకు ఉద్యోగమిప్పించినందుకు ఒక్కపైసా కూడా తీసుకోలేదని తెల్సినప్పుడు ఆ ఊళ్ళో అందరికీ ప్రకాశరావు మీదున్న గౌరవం, ఇంకా ఎన్నోరెట్లు పెరిగింది.

సాంబయ్యకు చిన్నప్పట్నించీ పల్లెటూరి జీవితం నచ్చేదికాదు. పొద్దుట్నించి. సాయంత్రం వరకు పొలాల్లో రెక్కలు ముక్కలు చేసుకొని పనిచేసే వ్యవసాయ కూలీల జీవితం అంటే కూడా అతడు అసహ్యించుకునేవాడు. తన అమ్మా, నాన్నల్లాగా తనుకూడా ఒక వ్యవసాయ కూలీగా మారకూడదని సాంబయ్య కొంచెం బుద్ధితెలియగానే చాలాదృఢంగా నిర్ణయించుకున్నాడు.

సాంబయ్యకు యేడెనిమిదేళ్ళ వయస్సు రాగానే వాళ్ళ తండ్రి అతన్ని పెద్ద రైతు దగ్గర పశువుల్ని కాయటానికి జీతం వుంచాడు, కాని సాంబయ్య ఆ పని రెండు 3 రోజులకంటే ఎక్కువరోజులు చెయ్యలేక పోయాడు. ఆ పన్లోంచి పారిపోయి స్కూళ్ళో చేరాడు. అతన్ని వాళ్ళ తండ్రి బారి నుండి తల్లి రాజమ్మ రక్షించింది.ఆమె మొగుడితో పెద్ద గొడవ పెట్టుకుని కొడుకును స్కూల్లో వేసింది. ఆ స్కూల్లో పని చేసే ఒక టీచరు సాంబయ్య మీద జాలిపడి ఆ కుర్రాన్ని తనింట్లోనే వుంచుకుని చదివించాడు. ఆ టీచర్ బ్రహ్మచారి కావటం వల్ల ఇంటిపనులు చేసుకోవటంలో సాంబయ్య అతనికి చాలా తోడ్పడ్డాడు. మంచినీళ్ళ బావికెళ్ళి మంచినీళ్ళు తెచ్చి పెట్టడం. అంట్లుతోమడం, టీ చెయ్యటం ఇల్లు ఊడ్వటం, వంట చెయ్యటం బట్టలుతకటం మొదలైన పనులన్నీచెయ్యటం సాంబయ్య చాలాచిన్నవయస్సులోనేనేర్చుకున్నాడు. ఆ టీచర్ సాంబయ్యకు తిండి. బట్టలు, పుస్తకాలు మొదలైనవన్నీ సమకూర్చాడు.

సాంబయ్య యేడోతరగతివరకు చదువుకున్నాక ఆ టీచర్‌కు ఆ ఊరినుండి ట్రాన్స్ఫర్ అయ్యింది. కాని అతడు సాంబయ్యను వదిలెయ్యలేదు. . సాంబయ్యను దగ్గర్లోనేవున్న సిటీకి తీసికెళ్ళి 8వ తరగతిలో జాయిన్ చేయించటమే కాకుండా సోషల్ వెల్‌ఫేర్‌వాళ్ళ హాస్టల్లో కూడా అతనికి ఆశ్రయం కల్పించాడు.

సాంబయ్య అలా పదోతరగతి వరకు చదువుకున్నాడు. ఒకసారి ఫెయిలయినా, మరోసారి ఫెయిలయిన సబ్జెక్టులురాసి రెండోసారి ప్యాసయ్యాడు. సాంబయ్య ఆ తర్వాత కూడా చదవాలని ప్రయత్నించాడు. కాని అతనికి ఇంటర్మీడియెట్లో సీటు దొరకలేదు. ఈలోగా అతనికి బుచ్చయ్యతో పరిచయమైంది.

బుచ్చయ్యకూడా సాంబయ్యలాగే వ్యవసాయ కూలీల కుటుంబానికి చెందినవాడు. అతనిలాగానే బుచ్చయ్య కూడా ఎన్నో అర్ధంకుల్ని అధిగమించి పదో తరగతి ప్యాసయ్యాడు. ప్రకాశరావును ఆశ్రయించి ఉద్యోగం సంపాదించాడు. దాంతో బుచ్చయ్య పరిస్థితి అద్భుతంగా మారిపోయింది. అతనికి కాస్త ఉన్నవాళ్ళే, మంచి కట్నం ఇచ్చి కాస్త అందంగా ఉన్న అమ్మాయినే ఇచ్చి పెళ్ళి చేశారు. బుచ్చయ్య వెంటనే పట్నంలో కాపురం పెట్టేశాడు. చాలా మంచి బట్టలు వేసుకోవటం మొదలెట్టాడు. ఓ సైకిల్ కొనేశాడు. ఊళ్ళో అందరూ బుచ్చయ్యను ఎంతో గౌరవంగా చూడటం మొదలెట్టారు.

రెండు మూడు సార్లు సాంబయ్య సిటీలో బుచ్చయ్య అద్దెకుంటున్న



ఆంధ్రప్రదేశ్ నాటకఅకాడమీ ఇటీవల నిర్వహించిన నాటక రచనల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన "ఇంద్ర ధనుస్సు" నాటక రచయిత శ్రీ. ఎస్. ఎస్. శ్యామసుందర్.

ఇంటికి వెళ్ళాడు. అతనికి ఆ ఇల్లు, ఆ వాతావరణం ఎంతో నచ్చింది. బుచ్చయ్య భార్య అతనికి టీ తెచ్చిచ్చింది. అతని కళ్ళకు ఆ అమ్మాయి చాలా గొప్పింటి అమ్మాయిలా కనిపించింది. ఆ ఇంట్లో వున్న వస్తువుల్ని చూస్తే వాళ్ళు చాలా గొప్పవాళ్ళై పోయారనిపించింది.

అకస్మాత్తుగా బుచ్చయ్య పరిస్థితి అంతగా మారిపోవటానికి కారణం అతనికి ఉద్యోగం దొరకటమేనని సాంబయ్యకు అర్థమైంది.

బుచ్చయ్యకు పెద్ద పనేం వుండదని కూడా సాంబయ్య కర్థమైంది. ఒకరి దగ్గర నుండి మరొకరి దగ్గరకు ఫైళ్ళు తీసుకుపోవడమే పని. నెలకు ఆరువందల రూపాయలు....ఆపైన కూడా కొన్ని ధొరుకుతాయని బుచ్చయ్య సాంబయ్యకు చాలా గర్వంగా చెప్పాడు.

బుచ్చయ్యలాగే తనూ ఎన్ని కష్టాలు పడైనా సరే ఉద్యోగం సంపాదించాలని సాంబయ్య దృఢంగానిర్ణయించుకున్నాడు. తన చిన్నప్పట్నించి తన అయ్యా అవ్వల్ని వాళ్ళతో పాటు పని చేస్తున్న ఎంతోమంది వ్యవసాయ కూలీల్ని చూస్తున్నాడు-పది పదిహేనేళ్లుగా వాళ్ళ పరిస్థితి యేమీ మారలేదు. అవే గుడిసెల్లో ఉంటున్నారు. అవే బట్టలు కడుతున్నారు. అదే తిండి తింటున్నారు. అవే తిట్లూ తింటున్నారు-తను కూడా వాళ్ళళ్ళో కలిసిపోకూడదు. తను ఆ పరిస్థితుల నుంచి దూరంగా వెళ్ళిపోవాలి. మంచి ఇల్లు, మంచి బట్టలు, మంచి తిండి, అందమైన భార్య పదే పదే సాంబయ్య వీటిని గూర్చి కలలు గనటం మొదలెట్టాడు.

తన కలలు నిజం కావాలంటే తను ప్రకాశరావును మెప్పించాలి. అతని కరుణను సంపాదించాలి. అందుకే ఐదారు నెలలు అతడు సాధ్యమైనన్ని సార్లు సిటీకెళ్ళి ప్రకాశరావును కలిసొస్తుండేవాడు. ఎప్పుడు వెళ్ళినా "చూద్దాం....ఇప్పుడైతే యేం పోస్టుల్లేవు, వచ్చినప్పుడు చూద్దాం" అనేవాడు. అతడు వెళ్ళినప్పుడల్లా ప్రకాశరావు భార్య చిల్లర చిల్లర పనులు చాలా చెబుతుండేది. ఆమె చెప్పిన పనులన్నీ ఎంతో ఓపిగ్గా చేస్తుండేవాడు.

త్వరలోనే తన అదృష్టం ఫలిస్తుందని, సిటీకి రమ్మనే ప్రకాశరావు పిలుపు త్వరలోనే వస్తుందని సాంబయ్య వెయ్యికళ్ళతో ఎదురుచూడసాగాడు.

ఈమధ్య సాంబయ్యకు వాళ్ళ తండ్రి సమ్మయ్య పెద్ద సమస్యయిపోయాడు. మొదట్లో తన కొడుకు అంతో ఇంతో

చదువుకున్నాడు కాబట్టి యేదన్నా ఉద్యోగం దొరక్కుతుందేమోననుకునేవాడుసమ్మయ్య కాని రోజులు గడుస్తున్న కొద్ది అతనిలో ఆనమ్మకం సడలిపోసాగింది.

సాంబయ్య యే పనీ చెయ్యకుండా ఊరికేనే కూర్చుని తినటాన్ని, ఇష్టమొచ్చినప్పుడల్లా సిటీకి వెళ్ళి రావటాన్ని సమ్మయ్య సహించలేకపోయాడు. అతనికి కోపమొచ్చినప్పుడు అతని నోటివెంట బూతు మాటలు ప్రవాహంలా వెలువడేవి. తండ్రి తిట్టే ఆ తిట్లకు సాంబయ్య బాధతో విలవిల్లాడిపోయేవాడు. అతని రక్తంవేడెక్కి సలసలా మరిగిపోయేది. ఆవేశంతో ఉక్కిరి బిక్కిరై పోయేవాడు. ఒక్కొక్కసారి ఆ తండ్రికి ఎదురు తిరిగి చితకబాదాలనిపించేది. కాని తనను తాను కంట్రోల్ చేసుకొని వెంటనే ఇంట్లోంచి బయటకెళ్ళిపోయేవాడు. సాధ్యమైనంతవరకు తండ్రిని తప్పించుకొని తిరగటం అలవాటు చేసుకున్నాడు.

* * *

పంచాయితీ బోర్డు ఆఫీసుదగ్గర గుమిగూడిన ఆ ఊరి యువకులంతా ఒక్కొక్కరే వాళ్ళ వాళ్ళ ఇళ్ళవైపు వెళ్ళిపోసాగారు. సాంబయ్యకూడా ఇంటికెళ్ళాలనిపించింది. రేడియోలో ఇంగ్లీషు వార్తలొస్తున్నాయి. తొమ్మిది గంటలైపోయింది.

## శబ్ద చర్చ

**శిష్యుడు : ధృతరాష్ట్రుడు అంటే యేమిటి గురూ!**

**గురువు: 'ధరింప బడిన రాష్ట్రము గలవాడు' అని అర్థం.**



**శిష్యుడు : అయితే తద్ధిత రూపంలో మన ముఖ్యమంత్రి ఎన్టీ ఆర్ గారు కూడా ధృతరాష్ట్రుడే గదా గురూ!**

"అయ్య గిప్పటిదాకా మేల్కతోనుండడు. ఎప్పుడో నిద్రపోయానారె" అనుకొని సాంబయ్యలేచి ఇంటివైపు బయలుదేరాడు.

వాళ్ళింటిముందున్న తడకను తోసుకుని లోపలకెళ్ళగానే వాళ్ళమ్మ బయటకొచ్చి గుసగుసగా చెప్పింది.

"నిన్న ప్రకాశరావు దొర రమ్మన్నడ్రా...."

ఆ మాట వినగానే సాంబయ్యకు ఎగిరి గంతెయ్యాలన్నంత ఉత్సాహం కల్గింది.

"ఎవరొచ్చి చెప్పిండ్రే?" అన్నాడు సాంబయ్య.

"వాళ్ళ జీతగాడు రాముడొచ్చి చెప్పిండు. నువ్వగప్పుడే బయటికి పోతివి."

ప్రకాశరావు దగ్గరున్నించి తనకు పిలుపొచ్చినప్పుడే తను ఇంట్లో లేకపోయినందుకు సాంబయ్యకు తనమీద తనకు విపరీతమైన కోపమొచ్చింది. ఎంతకాలంగానో ఊపిరి బిగబట్టుకుని ఎదురుచూస్తున్న ఆ మహదావకాశం వచ్చినట్టే వచ్చి తనకందకుండా పోతుందేమోనని వణికిపోయాడతడు. వెంటనే ప్రకాశరావింటికి బయల్దేరాడు.

"గింత రాత్రిపూటేం బోతవురా-పొద్దుగాల పోదువులే" అంటున్న వాళ్ళమ్మ

"జీవితంలో ఆమె పోరాటాన్ని అతను
తన పోరాటంగా స్వీకరించాడు.
-అదే వారిద్దరి అనుబంధం అయింది."

యద్దనపూడి సులోచనారాణి
కలం నుండి మరో నవల
'మనోభిరామం'
వెలువడింది!
వెల: రూ.15/-

శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి
యిటీవలి పునర్ముద్రణలు!

| | |
|---|---|
| సెక్రటరీ | 25=00 |
| అనురాగగంగ | 22=00 |
| కలలకౌగిలి | 22=00 |
| అభిశాపం | 20=00 |
| ఆరాధన | 12=00 |
| ఆత్మీయులు | 12=00 |
| జాహ్నవి | 18=00 |
| శ్వేతగులాబి | 18=00 |

ఈ పుస్తకాలకోసం మీ దగ్గరలో వున్న పుస్తక విక్రేతని అడగండి! లేవంటే తెప్పించిపెట్టమనండి. కాదంటే మీకు కావల్సిన పుస్తకాల మొత్తం ధరలో 1 రూ. తగ్గించి ఎమ్.వో. చేయండి ఆ 1 రూ.కి V.P. పోస్టులో పంపుతాము.

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ 3237 రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ 500003

## స్వరలహరి

స్వరములమయి. రాగభారమ్మ
చెడకుండ
పాడు నొక్క- గొప్ప పండితుండు
మర్మ మేమొగాని కర్ణకఠోరమై
అదిరి పడగజేయు-దడని దద్ద

స్నేహ సస్య మెలయ జీవించి జీవించ
నిచ్చు సమత జగతి నెసగు నెపుడొ
తత్త్వసుధ నవసుధాసార సిక్తమై
ప్రేమ పండునపుడె గామగమగ

చదివి చదివి గొనిన బాల డిగ్రీలకు
సమత కరుణ లేక శాంతిలేదు.
వట్టి తెలివి సాగు ధ్వంసోన్ముఖమ్ముగా
నేటి సైన్సు రీతి-నిస్స నినిస

గట్టి గోడలెన్నొ కట్టె సిద్ధాంతాల
పేర నరుడు. ఒరుల వెలియొనర్చి
తానె చిక్కుపడియె తన మందిరమెఖైదు
గాని దాప పార సీని దపమ

నరము కొరుకబోని నక్కయు. చాంద్రాయ
ణమ్ము పేర వ్రతమొనర్చు ఫిల్లి-
గురుతువచ్చెనిపుడు. కుత్సిత ప్రేగును
చరిత మరసిచూడ- సారిగాగ

తండ్రి బ్రతికియుండ దాయాదిగా ఎంచి
మాటలాడుటయును మానివైచి
వేరుపడిన కొడుకు విధివిధానమ్ముగా
తద్దినములబెట్టు- దద్దమద్ద-

బ్రతికియుండ భార్య సతతమ్ము షష్టా స్య
కముగ పోలినట్టి జీవియొకండు
కరుణముట్టిపడెడు కావ్యమొక్కడువ్రాసె
నామె స్మృతికి చిహ్నమనగ- సరిగ.

పెరిగె పెరిగె ధరలు పెరిగె జీతాలైన
తరిగె తరిగె తిండి తరిగె తృప్తి
పెరిగె యుద్ధ భీతి తరిగె శాంతి సుఖాలు
బ్రతుకు నందు- నేడు పగ పగ పగ—

అగ్నికీల రీతి నగ్న సౌందర్యమ్ము
బుగ్గిపాలుచేయ బుద్ధి శక్తి
రక్తి వెల్లడించె రాజ్య రహస్యాల
నేటి మంత్రి యొకడు-నిన్నినీస.

లాటరీల గెలుపు నేటి ఇంటర్వ్యూల
ఎన్నికొట తుల్యమే అయినను
రైలు టిక్కెటులకు లాటరీ టిక్కెట్ల
కంటె ఖర్చుహెచ్చు—గపదసదద.

### కీర్తిశేషులు
### పంతుల శ్రీరామశాస్త్రి

మాట వినిపించుకోకుండానే అతడు బజార్లో పడి పరిగెత్తు తున్నట్టుగా నడవసాగాడు.

తనకు తెలుసు....ప్రకాశరావుగారింట్లో పొద్దుగూకంగనే పడుకోరు. పదింటిదాకా వాళ్ళింట్లో లైట్లు వెలుతనే వుంటయి.

సాంబయ్య ప్రకాశరావింటిని సమీపించాడు. అతడు అనుకున్నట్టుగానే వాళ్ళింట్లో ఇంకా లైట్లు వెలుగుతూనే వున్నాయి

సాంబయ్య లోపల అడుగు పెట్టగానే బయటహాల్లో కూర్చొని తన బావలతోను. చెల్లెళ్ళతోనూ మాట్లాడుతున్న ప్రకాశరావు కనిపించాడు. చాలామంది బంధువులతో వాళ్ళ ఇల్లంతా చాలా సందడిగావుంది.

సాంబయ్యను చూడగానే ప్రకాశరావు వాళ్ళ మధ్యలోంచి లేచి బయటకొచ్చాడు. సాంబయ్య వెంటనే అతనికి నమస్కారం చేశాడు.

"యేంరా సాంబా : బావున్నావా?" అన్నాడు ప్రకాశరావు.

బాగానే ఉన్నానన్నట్టుగా తలూపాడు సాంబయ్య.

"చాలా సేపట్నుంచి నీ కోసమే చూస్తున్న ఇంట్లో లేవట కదా....ఎక్కడికెళ్ళావ్?"

"గప్పుడే బయటికి బోయిన దొరా...."

కాస్సేపు నిశ్శబ్దం. ప్రకాశరావు యేం చెబుతాడో విందామన్న ఆతురతతో అతని గుండెలు అతి వేగంగా కొట్టుకోసాగాయి..

"నీ ఉద్యోగం గురించి చాలా ప్రయత్నం చేస్తున్నారా! యూనివర్సిటీలో వి. సీ.కీ, రిజిష్ట్రారుకు చెప్పి పెట్టాను. ఈ మధ్యనే రెండు మూడు అటెండర్ పోస్టులు వస్తున్నాయని చెప్పాడు. అవి యే క్షణానైనా రావచ్చు. తీరా అవి వచ్చినప్పుడు నేను సిటీలో లేకపోవడం, నీకు కబురు చెయ్యకపోవటం లాంటి పరిస్థితి ఏర్పడటం జరిగితే నువ్వు చాలా బాధ పడిపోతావ్. అందుకని నువ్వొక పని చెయ్యి. రేపు నువ్వు కూడా మాతోబాటే సిటీకొచ్చేసి మా ఇంట్లోనే ఉండు. ఎప్పుడు అవకాశమొస్తే అప్పుడు నిన్ను యూనివర్సిటీలో పెట్టేస్తాను ..." అన్నాడు ప్రకాశరావు.

సాంబయ్య తన చెవుల్ని తాను నమ్మలేక పోయాడు. తను ఎదురు చూస్తున్న "మహత్తర క్షణం ఇంత త్వరగా వస్తుందని అతడు ఊహించలేదు. తను జరుగుతుందని ఆశిస్తున్న ఆ మహాద్భుతం ఇంత త్వరగా జరుగుతుందని అతడు అనుకోలేదు. వెర్రి ఆనందంతో పొంగిపోతున్న అతని నోటినుండి మాటలు రావటంలేదు.

"యేరా....మాట్లాడవు. రేపు మాతోబాటే సిటీ కొస్తావా? లేదా? నీ ఇష్టం....ఇందులో బలవంతం యేమీలేదు...." అన్నాడు ప్రకాశరావు.

"గట్లంటరేంది దొరా! గిన్ని రోజుల్నుంచి నేను మీ పిలుపుకోసమే ఎదురు చూస్తుంటిని. మీరు నమ్మన్నంక రాకపోవుడుంటదా ఇప్పుడు రమ్మంటే గిప్పుడేవస్త" అన్నాడు సాంబయ్య.

"ఇప్పుడెందుగ్గానీ.... రేపు పొద్దున్నే ఆరు గంటల వరకు తయారై రాపో- నీకు ఉద్యోగం దొరికేంతవరకు మా ఇంట్లోనే వుందువుగానీ మాతోబాటే నువ్వు ఇంత తిందువుగానీ నీ ఒక్కడికీ ఇంత తిండి పెట్టటం. మాకేమంత సమస్యకాదులే...." అన్నాడు ప్రకాశరావు.

ఆ క్షణంలో ప్రకాశరావు సాంబయ్యకు సాక్షాత్ శ్రీకృష్ణపరమాత్ముడిలా కనిపించాడు. అతని నీడలో చేరిన తనకిక ఎలాంటి కష్టమూ రాదనుకున్నాడు.

"కోడి కూయంగనే లేచొస్తదొరా" అంటూ సాంబయ్య వాళ్ళింటివైపు బయల్దేరాడు.

సాంబయ్య ఇంటికెళ్ళి పక్కమీద పడుకున్నాడేగాని నిద్రపోలేకపోయాడు. అతని భావిజీవితం అతనికి సప్తవర్ణాలలో దేదీప్యమానంగా వెలిగిపోతూ కనిపించసాగింది. ఎన్నో కలలు అతని కళ్ళల్లో ప్రమిదల్లా వెలిగిపోసాగాయి. అర్ధరాత్రి దాటాకగానే అతనికి నిద్రపట్టలేదు.

* * *

కోడి కూస్తుండగానే లేచాడు. వాళ్ళమ్మతో ప్రకాశరావుదొర తనను పట్నం రమ్మన్నాడని.ఉద్యోగం ఇప్పిస్తానన్నాడని చెప్పేసి. ఓ చిన్న సంచీలో తన బట్టలు సర్దేసుకొని ప్రకాశరావింటికి పరిగెత్తాడు.

సాంబయ్య ప్రకాశరావింటికి చేరుకునే టప్పటికి ఒక్కొక్కరే లేచి ప్రయాణానికి సన్నద్ధులౌతూ కవిపించారు. సాంబయ్య కనిపించగానే ప్రకాశరావు చెల్లెళ్ళు చిన్న చిన్న పనులు చెప్పడం మొదలెట్టారు. సాంబయ్య చాలా ఉత్సాహంగా వాళ్ళ పనుల్ని చెయ్యసాగాడు.

వాళ్ళందరి మాటలు వింటోంటే సాంబయ్యకు వాళ్ళంతా ఒకేసారి ఎందుకొచ్చారో, ఎందుకు పట్నం వెళ్తున్నారో అర్థమైంది- ప్రకాశరావు తండ్రి గోవిందరావుకి జబ్బు చేసింది. అతన్ని వెంటనే హాస్పిటాల్‌కు తీసికెళ్ళాలవి నిర్ణయించారు.

గోవిందరావుకు 80 యేళ్ళైనా ఉంటా

యేమో. అంత వయస్సొచ్చినా మొన్నటి దాకా అతడెంతో ఆరోగ్యవంతుడిలా కని పించేవాడు. చక్కగా నడుస్తూ వాళ్ళ పొలాల దగ్గరకు వెళ్ళొస్తుండేవాడు. ఒకప్పుడు ఆ ఊరినంతా ఒక చక్రవర్తిలా పరిపాలించిన గోవిందరావును చూస్తే ఆనాటివాళ్ళు ఈనాటికూడా హడలిపోయే వాళ్ళు. అంతటి మనిషి ఈ రోజు యేదో తీవ్రమైన జబ్బుచేసి నిశ్చలంగా పక్క మీద పడిపోవటంతో ఆ ఊళ్ళో ముఖ్య మైన వాళ్ళంతా అతన్ని చూడటాని కొచ్చారు.

యేడు గంటలౌతుండగా ప్రకాశరావిం టికి సిటీ నుంచి ఒక వ్యాన్ వచ్చింది. దాంట్లోకి మొట్టమొదలు గోవిందరావును ఎక్కించారు. ఆ తర్వాత ప్రకాశరావు వాళ్ళ బంధువులంతా ఒకరి తర్వాత ఒకరు ఎక్కి కూర్చున్నారు. పిన్నలు పెద్దలతో ఆ వ్యానంతా క్రిక్కిరిసిపోయింది. ప్రకాశ రావుగారు కూడా ఎక్కి కూర్చుని. సాంబయ్యనుచూసి నువ్వు కూడా వెనకాల ఎలాగో సర్దుకుని కూర్చోరా అన్నాడు. సాంబయ్య అతి కష్టంగాఆ వ్యాన్లో ఇరికాడు

గోవిందరావు కూతుళ్ళు కన్నీళ్ళుపెట్టు కోవటం చూస్తే ఆయన కొచ్చిన జబ్బు చాలా ప్రమాదకరమైందేననిపించింది. ఆయన్ని ఆస్పిటాళ్ళోజాయిన్ చేయిస్తే. వచ్చేపోయే బంధువులతో చాలా హడా విడిగా వుండే ప్రకాశరావుగారికి తనను గూర్చి ఆలోచించే టైమ్ దొరుకుతుందా. ఈ సందడిలో ఆయనకు తన ఉద్యోగం విషయం గుర్తుంటుందా" అన్న సందేహం కల్గింది సాంబయ్యకు.

అరగంటలో వ్యాన్ ప్రకాశరావు ఇంటి ముందు ఆగింది. అందరూ కలిసి గోవింద రావును కిందకు దించి ఇంట్లోకి మోసు కెళ్ళి పక్కమీద పడుకోబెట్టారు.

డాక్టర్ని తీసుకొస్తానని ప్రకాశరావు అదే వ్యానెక్కి బయటకెళ్ళాడు.

మళ్ళీ ఇంట్లో అందరూ సాంబయ్యకు తలా ఒక పని చెప్పటం మొదలుపెట్టారు.

"అరే సాంబయ్యా! నా సూట్‌కేసెక్క డుందో చూడ్రా" అని ఒకరంటే "నేను స్నానం చెయ్యాలి బాత్‌రూంలో నీళ్ళు పెట్రా" అని మరొకరు.

సాంబయ్య అందరి పనులు చకచకా చేసెయ్యసాగాడు. ఇంతలో ప్రకాశరావు భార్య సాంబయ్యను పిలిచి 'మొదలు వంటి పని చూడాలిరా- నువ్వు వెంటనే మార్కె ట్టుకు వెళ్ళి ఈ కూరగాయలు పట్టుకు రావాలి" అని అతని చేతిలో కొంత డబ్బు పోసి. ఓ లిస్టు చేతికిచ్చింది.

కూరగాయలు తెచ్చివ్వగానే అందరికీ టిఫిన్లూ. కాఫీలు అందించే పని తగిలింది.

ఈ లోగా ప్రకాశరావు డాక్టర్ను తీసు కొచ్చాడు. డాక్టర్ చాలాసేపు గోవింద రావును పరీక్షచేసి "ఈయనను వెంటనే హాస్పిటాళ్ళో అడ్మిట్ చేయించాలి" అని సలహా ఇచ్చారు.

గోవిందరావును మళ్ళీ వాన్ ఎక్కిం చారు. వ్యాన్ స్టార్టవుతోంటే "సాంబయ్యా! నువ్వు కూడా రా" అన్నాడు ప్రకాశరావు. సాంబయ్య వెంటనే వ్యానెక్కేశాడు.

అక్కడికి దగ్గర్లోనేఉన్న ఒక ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లో గోవిందరావును చేర్పించారు.

గోవిందరావును బెడ్ మీద పడుకో బెట్టాక ప్రకాశరావు సాంబయ్యను పక్కకు పిలిచి చెప్పాడు.

"ఒరేయ్ సాంబయ్యా! నీ ఉద్యోగం విషయం నేను చూస్తాను గానీ నువ్వు మాకో సహాయం చెయ్యాలి. నాన్నగారికి ఈ వయసులో పక్షవాతం వచ్చింది. ఆయన కదల్లేకుండా పడిపోయాడు. 24 గంటలు కంటికి రెప్పలా ఆయన్ను నువ్వే కనిపెట్టుకుని ఉండాలి."

సాంబయ్య వెంటనే అలాగేనన్నట్టు తలూపాడు.

సాంబయ్యకు ఆ హాస్పిటాల్ లోని వాతావరణాన్ని చూస్తే చాలా భయమేసింది. రకరకాల జబ్బులతో బాధ పడ్తున్న ఆ రోగుల్ని చూస్తే అతని తల తిరిగినట్ట యింది. కాని అక్కడి మందుల వాసనకు అతనికి డోకొచ్చినట్లయింది. కాని తను ప్రకాశరావు మాట కాదనటానికి వీల్లేదు. ఆయనిప్పుడు తనను నిప్పుల్లో దూకమన్నా కళ్ళు మూసుకోని నిస్సంకోచంగా దూకా ల్సిందే.

"నేను రేపే మరో సారి మా వైస్ ఛాన్సలర్‌తో నీ విషయం మాట్లాడతాను. నీకుద్యోగం తప్పకుండా దొరుకు తుంది. డోన్ట్‌వర్రీ...." అన్నాడు ప్రకాశరావు.

"మీ మేలు ఈ జన్మలో మరువ...." అంటూ చేతులు జోడించాడు సాంబయ్య.


ప్రకాశరావు వాళ్ళ నాన్న దగ్గరకెళ్ళి "నీదగ్గర సాంబయ్యుంటాడు మీకేం అవ సరమున్నా వాడికి చెప్పండి మనవాళ్ళు కూడా ఎప్పుడూ ఎవరో ఒకరు మీ దగ్గ రకు వస్తూనే వుంటారు" అన్నాడు.

"డాక్టర్ యేమన్నాడు?" అన్నాడు గోవిందరావు.

"కొన్ని రోజులు మందులు వాడితే తగ్గి పోవచ్చు నన్నాడు. మీరు ధైర్యంగా వుండండి" అంటూ ప్రకాశరావు వెళ్ళి పోయాడు.

ఆ క్షణంనుండి సాంబయ్యే ఆవృద్ధుడికి సర్వస్వమై పోయాడు. అనుక్షణం చంటి పిల్లాడిని చూసుకున్నటుగా సాంబయ్య ఆ వృద్ధున్ని చూసుకుంటూ అతని అవస రాల్ని తీర్చాడు.

పొద్దున్నే అతన్ని లేపి. కూర్చోబెట్టి. మొఖం కడిగించి. పాలు తాగించి. మూతి కడిగి పడుకోబెట్టేవాడు. అతడు ఉమ్మేస్తా నన్నప్పుడు ఉమ్మిపాత్ర అందించేవాడు. ఒక్కొక్క బుక్క అన్నం తినిపించేవాడు. నర్స్‌చెప్పిన ప్రకారంగా మందులందిచ్చే వాడు. అతన్ని చూడటానికొచ్చే వాళ్ళందరి పనులూ చేసిపెట్టేవాడు. గోవిందరావుకు తెచ్చే అన్నంతోబాటే సాంబయ్యకూడా అన్నంతెచ్చేవాళ్ళు. ఆ రోగులమధ్యసాంబ య్యకుఅన్నంరుచించేదికాదు. రోజూఅర్ధరాత్రి లితో ఆ వృద్ధుడిమంచం పక్కనే నేలమీద పడుకునేవాడు. కాని ఆ వృద్ధుడు అతన్ని



## చిటుకులు

### అర్థాలే వేరులే!

"నేను నగ్న సౌందర్య పిపాసిని"
—అన్నాడు ఘనంగా వరుడు
వధువు భయపడింది యిది విని :



"చీరలు కొనడేమో యీ మగడు?"
"వంట నాకు ఆరాధ్య దేవత"
—అని కొత్త పెండ్లాం అన్నపుడు
"వంటకో దండమా— ఏమి కత?"
బెంగెట్టుకున్నాడు ధవుడు.

—భండారు పర్వతాలరావు

ఎంతో సేపు పడుకోనిచ్చేవాడుకాదు."సాంబా! సాంబా!" అంటూ పిలిచి ఏదో పని పురమాయించేవాడు. అతడు చెప్పే కొన్ని పనులు చేసేప్పుడు సాంబయ్యకు తన మీద తనకు విపరీతమైన అసహ్యమేసేది.

గోవిందరావుకు మూత్రం వచ్చినప్పుడు మూత్రంచేసే క్యాన్ అందించమనేవాడు. మంచం కిందున్న ఆ క్యాన్ తీసి దాంట్లో అతడు మూత్రం చేసేట్టుగా సాంబయ్యే పట్టుకోవాలి. అతడు మూత్రం చేశాక దాన్ని తీసికెళ్ళి బయట లెట్రిన్‌లో పారబోసి. శుభ్రం చేసుకొని తీసుకురావాలి.

మొదటిసారి ఈ పని చెయ్యాల్సివచ్చినప్పుడు అతడికి వెంటనే ఆ హాస్పిటాల్నుంచి పారిపోవాలనిపించింది. ఉద్యోగం ఆశలోపడి తననుతాను ఇంతగా దిగజార్చి వేసుకుంటున్నందుకు అతడు తనను తాను క్షమించుకోలేకపోయాడు. కాని అతడు తనను తాను సమాధానపరచుకునేవాడు....

ఒక్క నాల్గురోజులు కష్టపడే తన జీవితం మారిపోతుంది. తను సుఖంగా బ్రతుకుతాడు. తన కలలన్నీ నిజమౌతాయి.. తను ఆవేశపడకూడదు. నోటిదాకా వచ్చిన అన్నం ముద్దను కాలదన్నుకో కూడదు....

కాని తను కోరుకుంటున్నది సాధించటానికి ఇంకా ఎంత భయంకరమైన పనులు చెయ్యాల్సి వస్తుందో అతడు ఊహించలేకపోయాడు.

గోవిందరావును హాస్పిటల్లో చేర్చిన రెండో రోజు అర్ధరాత్రి తన బెడ్ పక్కనే నిద్రపోతున్న సాంబయ్యను:

"అరేయ్ సాంబా!" అంటూ గావు కేక పెట్టి లేపాడు.

యేదో పెద్ద ప్రమాదం జరిగుంటుందని సాంబయ్య నిగ్గున లేచి "యేంది దొరా?" అన్నాడు.

"నేను దొడ్డికి పోవాల్రా" అన్నాడు ముసలాయన.

కాళ్ళు చేతులు పడిపోయి కదల్లేకుండా ఉన్న ఆ భారీ విగ్రహం లేచి దొడ్డిదాకా ఎలా వెళుందో సాంబయ్య కర్థంకాలేదు.

"కదల్లేరు గద.... దొడ్డికెట్లబోతరు?" కళ్ళునులుముకుంటూఅన్నాడుసాంబయ్య.

"గక్కడ నర్సుంటది. మా దొరకు దొడ్డికొస్తాంది. యేమన్న ఇస్తరా అని అడిగి తీసకరాపో. అన్న తెచ్చిస్తుగని బెడ్‌పాన్ తేలే....నర్సును అడుగుపో— ఇస్తది" అన్నాడు గోవిందరావు.

సాంబయ్యకు అతడు చెపున్నదేమిటో అర్థంకాలేదు. అందుకే కదలకుండా అలాగే చూస్తున్నాడు.

"ఇంక గట్లనే కూర్చున్నవేందిరా గాడిదకొడుకా! దబ్బునపోయి బెడ్‌పాన్ అడుక్కరాపో" కసిరాడు ముసలాయన.

"ముసిలోడికి ఇంకా కోపం బాగానే ఉన్నది. చింత చచ్చినా పులుపు చావలే" అనుకుంటూ సాంబయ్య లేచి ఆ వార్డు చివర్లో టేబుల్ మీద తలపెట్టుకొని నిద్రపోతున్న నర్సు దగ్గరకెళ్ళాడు.

"సిస్టర్..సిస్టర్" అన్నాడు సాంబయ్య ఆమె లేచి యేమిటన్నట్టు చూసింది.

"గా 14వ నెంబర్ పేషెంట్....దొడ్డికి బోతడట."

"దొడ్డికిపోతే తీసుకుపో..నన్నేం చెయ్యమంటవు?" అందామె విసుక్కుంటూ.

"ఆయనకు కాళ్ళు చేతులు పడిపోయినయి-లేవలేడు."

"అయితే బెడ్‌పాన్ పెట్టు"

"గది మీ రియ్యండ్రి"

"మేమియ్యం....దాన్ని మీరే తెచ్చుకోవాలి"

"రేపు మాదొరకు చెప్పి తెప్పిస్త.... ఇప్పుడొక్కసారికి మీ రియ్యండ్రి...."

"అర్ధరాత్రి భలే న్యూసెన్స్ తెచ్చిపెట్టావే- పెరాలసిస్ పేషెంట్‌కు బెడ్‌పాన్ అవసరముంటుందని మీ దొరకు తెలియదా? బుద్ధిలేదు" అందామె కోపంగా

"అరె సాంబా! దబ్బున రారా" నిద్రపోతున్న పేషెంట్సందరూ లేచేంత బిగ్గరగా అరిచాడు గోవిందరావు.

"పెద్దొర పిలుస్తాండు- కాస్త సూసియ్యండ్రి సిస్టర్" అన్నాడు సాంబయ్య.

"న్యూసెన్స్ అర్ధరాత్రి భలేన్యూసెన్స్ ఛీఛీ!" ఆమె చాలా విసుగ్గా లేచి బెడ్‌పాన్ తెచ్చి అతనిచేతికిచ్చింది.

"దీన్ని మళ్ళీ శుభ్రంగా ఫినైల్‌పోసి కడిగివ్వాలి తెలిసిందా?"


"అలాగే"నన్నట్టు తలవూపి గోవిందరావు బెడ్‌దగ్గరకు నడిచాడు. తెచ్చాడేగాని దాన్ని ఎలా ఉపయోగించాలో సాంబయ్య కర్థంకాలేదు.

"గట్ల చూస్తవేందిలా.... దాన్ని నా ముడ్డి కింద పెట్టు"అరిచాడు ముసలాయన.

అతని నడుం పట్టుకొని పైకిలేపి అతడు చెప్పినట్టుగా చేశాడు. సాంబయ్య ఆ దృశ్యాన్ని చూళ్ళేకపోయాడు. గట్టిగా కళ్ళు మూసుకున్నాడు.

తన జీవితంలో తను ఇలాంటి పని చెయ్యాల్సివస్తుందని కలలో కూడా ఊహించలేదు.

తనక్కణ్ణించి వెంటనే పరుగెత్తుకొని బయటకు వెళ్ళిపోవాలి. ఇంత నీచమైన పని చేసేకంటె తను వెంటనే చచ్చి



## కుచేల విన్నపం

ఆశపడి
ఓట్ల అటుకులట్టుకొచ్చారు.
ఎన్నికయిన
పాలక శ్రీకృష్ణులారా!
దారిద్ర్యాన్ని
తొలగించండి!!

—జొరా శర్మ

పోవటం మేలు.... కాని తను యేమీ చెయ్యలేడు. తనకూడా పక్షవాతం వచ్చింది. తన కాళ్ళూ చేతులూ కూడా పడిపొయ్యాయి. తనశరీరంలోనిరక్తమాంసాలు గడ్డ కట్టుకొనిపోయాయి. తనలోని సిగ్గు, శరం, పరువు, మర్యాద మొదలైనవన్నీ చచ్చిపోయినాయి. అసలు తనే చచ్చిపోయాడు. కేవలం తన శవం మాత్రమే మిగిలి ఆ ముసలాయనకీ పనులన్నీ చేసిపెడ్తోంది....

"గట్ల గుడ్లు మిటకరించి చూస్తున్నవేందిరా....నీళ్ళు తెచ్చి కడిగి దీన్ని తీసెయ్" అన్నాడు ముసలాయన.

మాస మాట్లాడకుండా పైప్ దగ్గరకెళ్ళి నీళ్ళు తెచ్చి అతని ముడ్డి కడిగాడు.

"గదేం కసుగుడ్డా....మంచిక్కడుగు" కోపంగా అన్నాడు గోవిందరావు.

సాంబయ్య ముక్కు మూసుకొని ఆ బెడ్‌పాన్ పట్టుకెళ్ళి లెట్రిన్‌లో గుమ్మరించేసి దాన్ని పైప్ కింద పెట్టి శుభ్రం చేసి దాన్ని తెల్లవారాక ఆమెకిచ్చేద్దామని తెచ్చి బెడ్ కింద పెట్టాడు.

ముసలాయన హాయిగా నిద్రపోతున్నాడు.

కాని సాంబయ్య నిద్రపోలేకపోయాడు.

తననీ దవాఖానలో ఎవరోబంధించారు. తన కాళ్ళూ, చేతులు విరగ్గొట్టి తన రక్తమాంసాల్ని పిండేసి తననో కదుల్తున్న శవంగా మార్చేసి ఎక్కడుంచారు. ఈ చెరలోంచి తనకిక విముక్తిలేదు.... ఈ ముసలాటితోటే తనూ చచ్చిపోతాడు. తప్పదు.

లేదు.... లేదు .... అలా జరగదు.... ఇంకొక్క నాల్గు రోజులుంటే తనకీ చెర వదుల్తుంది. తన కష్టాలన్నీ తీరిపోతాయి. తన జీవితం ఒక అద్భుతమైన మలుపు తిరుగుతుంది. తనకిప్పుడు కావాల్సింది ఓపిక. భూదేవికున్నంతఓపిక కావాలి. తనిప్పుడు ఎంతచిన్నపొరపాటు చేసినా నోటిదాకా వచ్చిన అమృతం విషమైపోతుంది. తనను బాగా చూడటంలేదని ఈ ముసిలాయన కొడుక్కు చెప్పాడంటే తన బతుకు బండలై పోతుంది. తను ఆ పరిస్థితి తెచ్చుకోకూడదు.

* * *

ఆ మర్నాడు ప్రకాశరావురాగానే రాత్రి జరిగిన విషయంచెప్పాడు. ఆయనవెంటనే ఎవరినో పంపించి బెడ్‌పాన్‌తెప్పించాడు.

"నీ చేత ఇట్లాంటి పనులుచేయిస్తున్నందుకు చాలా విచారిస్తున్నారా సాంబయ్యా, ఏమీ అనుకోకు. ఆయన నీక్కూడాతండ్రే అనుకో....నీ కష్టం ఊరికేపోదు. ఒక్క నాల్గురోజులు ఓపికపట్టు. నీకు తప్పకుండా ఉద్యోగం ఇప్పిస్తాను" అన్నాడు ప్రకాశరావు.

"నుంచిద్దొరా !" అన్నాడు సాంబయ్య

* * *

ఆ నాల్గురోజులు ఎనిమిది రోజులయ్యాయి. నెలరోజులయ్యాయి. రెండు నెలలయ్యాయి. మూడు నెలలయ్యాయి. కాని సాంబయ్యకు విముక్తి దొరకలేదు.

ప్రకాశరావు, అతని చెల్లెళ్ళూ, అతని భార్య అందరూ హాస్పిటల్ కొచ్చిపోతూనే వున్నారు.

ఉద్యోగం విషయం అడిగినప్పుడల్లా "నాల్గురోజులు ఓపికపట్టు .... తప్పకుండా ఇప్పిస్తానని ప్రకాశరావు అంటూనే వున్నాడు. "ఒక్క నాల్గురోజులు గడిస్తే తనకీ చెర వదుల్తుందని సాంబయ్య తన్నుతాను సమాధానపరచుకుంటూనే వున్నాడు. గోవిందరావుకు అన్నీ తానే అయిపోయి, తనీ పనులు చెయ్యగలనని కలలోకూడా ఊహించని పనులన్నీ అతనికి చేసిపెడ్తూనే వున్నాడు.

* * *

మూడు నెలల తర్వాత గోవిందరావు పరిస్థితి విషమించింది. ఓ రోజు ఉదయం ఆయనకున్న ముఖ్యమైన బంధువులందరి సమక్షంలోనే శాశ్వతంగా కన్నుమూశాడు.

అతన్ని శవాన్ని టాక్సీలో వేసుకొని వాళ్ళ ఊరు తీసికెళ్ళారు.

అతని అంత్యక్రియలు చాలా బ్రహ్మాండంగా జరిగాయి- వచ్చేపోయేబంధువులతో ఆ ఊరంతా నిండిపోయింది.

11వ రోజు ఆయన ఖర్మకాండ జరుగుతున్నప్పుడు పట్నం నుంచి ప్రకాశరావు మిత్రులు చాలామందొచ్చారు- ఐదారు కార్లొచ్చాయి- జీపులొచ్చాయి- వ్యాన్లొచ్చాయి. పెద్దపెద్ద పార్టీలు జరిగాయి.

అన్నిరోజులూ సాంబయ్యకు రోజూ రెండు మూడు గంటలు కూడా విశ్రాంతి దొరకలేదు. అంతటా తానే అయి అందరికీ అన్ని పనులూ చేసిపెట్టాడు.

గోవిందరావు చనిపోయి 12 రోజులు గడిచాక వచ్చిన బంధువులంతా వాళ్ళ వాళ్ళ ఊర్లకు బయల్దేరారు. ప్రకాశరావు కూడా సిటీకి బయల్దేరాడు.


సాంబయ్య తనను కూడా సిటీకి రమ్మంటారనుకొని అన్నీ సర్దుకుని. రెడీగా ఉన్నాడు.

వ్యాన్ ఎక్కబోతున్న ప్రకాశరావు సాంబయ్యను చూసి ఆగిపోయాడు.

"యేరా సాంబయ్యా నువ్వు కూడా వస్తున్నావా?" అన్నాడు.

"ఔను దొరా!.... రావాలెగదా" అన్నడు సాంబయ్య.

"ఆఫ్‌కోర్స్. రావాలనుకో. కానీ ఇప్పుడవసరంలేదు. నాల్గురోజులు పోయాక వద్దువుగానీ. నిన్న ఇక్కడకు వైస్‌ఛాన్సలర్, రిజిస్ట్రార్.... అందరూ వచ్చారు. నీవిషయం గుర్తు చేశాను- రెండు అటెండర్ పోస్టులు వెళ్ళాయట- కాని యేం లాభం! అవి రెండు షెడ్యూల్డ్ కాస్ట్



వాళ్ళకే కేటాయించారట. నువ్వు షెడ్యూల్డ్ కాస్ట్ కాదుగదా?" అన్నాడు ప్రకాశరావు.

తన నెత్తిమీద యేదో పెద్ద రాతిబండ పడ్డట్టు.... మెత్తని కత్తితో ఎవరో తన తలను నరికేస్తున్నట్టు.... తన కాళ్ళూ చేతులూ కట్టేసి తన నెవరో బావిలోముంచేస్తున్నట్టు.... తన కళ్ళల్లో ఎవరో కారం చల్లుతున్నట్టు....

సాంబయ్య నోట్లోంచి మాటరావడం లేదు.... యే క్షణంలోనైనా తన కాళ్ళు పట్టుదప్పిపోయి తను అక్కడికక్కడే భూస్థాపితం అయిపోవచ్చుననిపించిందతనికి....

"పోనీయ్ నువ్వు 'పనిచెయ్యగలుతావా?" అన్నాడు ప్రకాశరావు· యేమిటన్నట్లు చూశాయి సాంబయ్య కళ్ళు.

"నువ్వో షెడ్యూల్డ్ కాస్ట్ సర్టిఫికెట్ సంపాదించగలవా?"

"దింపుడు కళ్ళెం ఆశంటే ఇదేనేమోననిపించింది" సాంబయ్యకు.


"దొంగ సర్టిఫికెట్ నాకెందుకు దొరా!" అన్నాడు కన్నీటితో కంఠం పూడుకుపోతోంటే.

"ఎందుకలా బాధపడిపోతున్నావురా: ధైర్యంగా ఉండు. ఒక్క నాల్గురోజులు ఓపిక పట్టు. ఈ సారి అటెండర్ పోస్టులు వెళ్ళినప్పుడు నీకు తప్పకుండా ఇప్పిస్తాను. ఈలోగా ఊళ్ళో యేదన్నా పని చేసుకో.. నీలాంటి ఏబుల్ బాడీడ్ యంగ్‌మ్యాన్‌కు పని దొరకకపోవటమేమిటి?" అన్నాడు ప్రకాశరావు వ్యానెక్కుతూ.

మరుక్షణంలో వ్యాన్ స్టార్టయి వెళ్ళిపోయింది.

ప్రకాశరావు మాటలు సాంబయ్య బుర్రలో మార్మోగుతుంటే, అతని కళ్ళకు చీకట్లు కమ్ముతోంటే పొలాలవైపు కదిలిపోతున్న కూలీలు కనిపించారు.

వాళ్ళల్లో చేరిపోవటమో?...లేక పట్నం వెళ్ళి యేలారికిందైనా పడి శాశ్వతంగా ఈ భూలోకానికి గుడ్‌బై చెప్పెయ్యటమో ....వెంటనే తేల్చుకోలేక పోయాడు సాంబయ్య.





# రోజంతా తుమ్ముతూ గడపకండి



జలుబు వల్ల ఒక మంచి రోజును పాడవనివ్వకండి. ముక్కు కారడం, ఛాతీలో కఫం మరియు తలభారం. ఇవన్నీ జలుబు లక్షణాలు. మీరు బాధపడుతారు. ఒక మంచి రోజు పాడవుతుంది. మరి అలాంటప్పుడు తెలివైన పని ఎందుకు చేయకూడదు? కోల్డరిన్ వాడి చూడండి. ఇది ప్రత్యేకంగా తయారు చేయబడిన జలుబు బిళ్ల. ఎంతో అనుకూలమైనది. ఎంతో ఉపశమనం ఇస్తుంది.




జలుబుతో బాధ పడటం ఎందుకూ? జలుబులో కోల్డరిన్ తీసుకోకూడదూ?

CASBC-111-124 TEL